‘పది’ పరీక్షలు మార్చి 18 నుంచి

షెడ్యూల్ విడుదల చేసిన ఎస్సెస్సీ బోర్డు

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): పదో తరగతి వార్షిక పరీక్షలు 2024 మార్చి 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2వ తేదీతో ముగుస్తాయి. పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు శనివారం విడుదల చేశారు. ఈ ఏడాది నుంచి పదో తరగతి పరీక్షలను 6 పేపర్లకే నిర్వహించనుండగా, పరీక్షలు మాత్రం ఏడు రోజుల పాటు కొనసాగుతాయి. కీలకమైన సైన్స్ పేపర్లకు రెండు రోజుల పాటు పరీక్ష నిర్వహిస్తారు. ఒకరోజు భౌతికశాస్త్రం, మరో రోజు జీవశాస్త్రం పేపర్ పరీక్ష నిర్వహిస్తారు. శనివారం విద్యాశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించగా, ఆ శాఖ అధికారుల పదోతరగతి పరీక్షల షెడ్యూల్‌ను సీఎం ముందుంచారు. ఈ సందర్భంగా మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు రూపొందించిన షెడ్యూల్‌ను సీఎం ఆమోదించగా, పరీక్షల విభాగం అధికారులు షెడ్యూల్‌ను విడుదల చేశారు.

పరీక్షల షెడ్యూల్ వివరాలు

తేదీ (రోజు)	పేపర్
18-3-2024 (సోమవారం)	ప్రథమ భాష (గ్రూప్-ఏ), ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1 (కాంపోజిట్ కోర్సు), ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-2 (కాంపోజిట్ కోర్సు)
19-3-2024 (మంగళవారం)	ద్వితీయ భాష
21-3-2024 (గురువారం)	తృతీయ భాష (ఇంగ్లిష్)
23-3-2024 (శనివారం)	గణితం
26-3-2024 (మంగళవారం)	సైన్స్ పేపర్-1 (ఫిజికల్ సైన్స్)
28-3-2024 (గురువారం)	సైన్స్ పేపర్-2 (జీవశాస్త్రం)
30-3-2024 (శనివారం)	సాంఘికశాస్త్రం
1-4-2024 (సోమవారం)	ఓఎస్సెస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సంస్కృతం, అరబిక్), ఎస్సెస్సీ ఒకేషనల్ కోర్సు (థియరీ)
2-4-2024 (మంగళవారం)	ఓఎస్సెస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం, అరబిక్)

- సైన్స్‌లో రెండు సబ్జెక్టులు మినహా మిగతా ఐదు పేపర్లకు పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మూడు గంటలపాటు పరీక్ష నిర్వహిస్తారు.
- సామాన్య పార్ట్-1 ఫిజికల్ సైన్స్ పేపర్, పార్ట్-2 జీవశాస్త్రం పేపర్‌కు ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు కేవలం గంటన్నర పాటే పరీక్షను నిర్వహిస్తారు.
- అన్ని పేపర్లకు ఆబ్జెక్టివ్ పేపర్‌ను (పార్ట్-బీ) చివరి అరగంటలో ఇస్తారు.

‘లక్ష్య’ సాధన వైపు పదిలంగా..

- ఎస్సెస్సీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం విద్యాశాఖ యాక్షన్ ప్లాన్
- మొత్తం షెడ్యూల్‌లో 50 % బోధన, 50% సన్నద్ధత పాఠాలు
- డిసెంబర్ ఆరంభంలోనే షురూ అయిన ప్రత్యేక కార్యక్రమం
- జనవరిలో రెండు పూటలా ప్రత్యేక తరగతుల నిర్వహణ

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నది. ఈ ఏడాది 6 పేపర్లకే పరీక్షను నిర్వహించనుండగా, సైన్స్‌లో రెండు పేపర్లు ఉంటాయి. దీంతో పరీక్షలు 7 రోజుల పాటు కొనసాగనున్నాయి. సైన్స్ రెండు పేపర్ల మార్కులను ఒకటిగానే పరిగణించి ఫలితాలు ప్రకటిస్తారు. ఈ ఏడాది 5.08 లక్షల మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. 2024 మార్చి మూడో వారంలో వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఎలాంటి జంకూ లేకుండా పరీక్షలు రాసేలా సన్నద్ధం చేసేందుకు ‘లక్ష్య’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది పాఠశాల విద్యాశాఖ. డిసెంబర్ నెల ఆరంభంలోనే లక్ష్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒత్తిడికి గురికాకుండా, అర్థవంతమైన అభ్యాసాలు విద్యార్థులతో చేయించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా బట్టీ విధానానికి దూరంగా, మైండ్ మ్యాపింగ్ ద్వారా సొంత మాటల్లో రాసేలా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు లక్ష్య కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. మొత్తం యాక్షన్ ప్లాన్‌లో 50 శాతం బోధనకు, మరో 50 శాతం రోజులను పరీక్షలకు సన్నద్ధం చేయడానికి కేటాయించారు. విద్యార్థుల సందేహాల నివృత్తికి జిల్లా, రాష్ట్రస్థాయిలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. టీశాట్ ద్వారా అవగాహన కల్పించడం, వ్యక్తిత్వ వికాస నిపుణులతో కౌన్సెలింగ్ నిర్వహించడం, ప్రేరణ పొందే కార్యక్రమాలను అమలు చేయడం ‘లక్ష్య’లో భాగమే.

యాక్షన్ ప్లాన్ తీరుతెన్నులు

- 2024, జనవరి 10లోగా పదో తరగతిలోని అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి చేయాలని నిర్ణయించి, డిసెంబర్ నెల నుంచే స్పెషల్ క్లాసులు ప్రారంభించారు. మొత్తం రెండు నెలల షెడ్యూల్‌లో భాగంగా డిసెంబర్‌లో ఒక పూట తరగతులు నిర్వహిస్తున్నారు. జనవరి నుంచి రెండు పూటలు 2 గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు.
- విద్యార్థులను ఏ, బీ, సీ గ్రూపులుగా విభజించి ‘లక్ష్య’ సాధన దిశగా సాగుతున్నారు. సొంతంగా చేయగలిగిన వారిని ఏ గ్రూపుగా, పీర్ సపోర్ట్‌లర్నర్స్‌ను బీ గ్రూపుగా, టీచర్ సపోర్ట్‌లర్నర్స్‌ను సీ గ్రూపు విభజించడం ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారు.
- సెక్షన్ల వారీగా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి, వి ద్యార్థులు, తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడం యాక్షన్ ప్లాన్‌లో భాగం.
- ఫిబ్రవరిలో ప్రత్యేక పరీక్ష, మార్చిలో 100 శాతం సిలబస్‌తో ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహిస్తారు.
- జనవరి, ఫిబ్రవరి మాసాల్లో విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై కౌన్సెలింగ్, నిపుణులతో మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తారు.
- ఫిబ్రవరి, మార్చిల్లో పాఠశాల, మండల స్థాయి లో సందేహాల నివృత్తి కోసం, టెన్షన్ దూరం చే సేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారు.

తెలంగాణ చరిత్ర, సంస్కృతిపై కోర్సు

- ఇంగ్లిష్ మీడియంలో బోధించే టీచర్ల కోసం మరో కోర్సు
- వచ్చే విద్యాసంవత్సరమే బీఆర్ఏఓ యూలో అందుబాటులోకి

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణ చరిత్ర-సంస్కృతి.. రాష్ట్రంలో ఏ ఉద్యోగం పొందాలన్నా ఈ సబ్జెక్టుపై సమగ్రమైన పట్టు సాధించాల్సిందే. గ్రూప్స్ ఉద్యోగాలు మొదలుకొని జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల వరకు అభ్యర్థులు ఈ సబ్జెక్టుతో కుస్తీ పట్టాల్సిందే. దీంట్లో గరిష్ఠ మార్కులు పొందితేనే ఉద్యోగం సొంతమవుతుంది. ఇలాంటి ప్రత్యేకతలు గల ఈ సబ్జెక్టును ప్రత్యేక కోర్సుగా ప్రవేశపెట్టాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏఓయూ) నిర్ణయించింది. తెలంగాణ హిస్టరీ అండ్ కల్చర్ పేరుతో ప్రత్యేకంగా పీజీ డిప్లొమా కోర్సును అందుబాటులోకి తీసుకురానున్నది. ఇంగ్లిష్ మీడియంలో బోధించే టీచర్ల కోసం ప్రత్యేకంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్‌లోనూ పీజీ డిప్లొమా కోర్సును ఈ వర్సిటీ అందుబాటులోకి తీసుకురానున్నది. రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో గత విద్యాసంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 1 -9 తరగతుల వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన చేస్తున్నారు. అయితే టీచర్లంతా తెలుగు మీడియం వారే కావడంతో బోధనలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. విద్యార్థులు ఇంగ్లిష్‌పై అంత పట్టు సాధించలేకపోతున్నారు. ప్రైవేట్ స్కూళ్లల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రత్యేక పీజీ డిప్లొమా కోర్సును బీఆర్ఏఓయూ రూపకల్పన చేసింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ రెండు సహా మొత్తం 11 కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తాయని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుసుంబ సీతారామారావు తెలిపారు. వర్సిటీలో ప్రస్తుతం 40 రకాల కోర్సులను నిర్వహిస్తున్నారు. ఎంబీఏ, ఎంబీఏ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, బీఎల్ఐఎస్సీ, బీఎడ్, బీఎడ్ (స్పెషల్ ఎడ్యుకేషన్) వంటి కోర్సులను నిర్వహిస్తుండగా, విద్యార్థుల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నది.

కొత్త కోర్సులు ఇవే..

- ఎంఏ ఇంటర్నేషనల్ రిలేషన్స్
- ఎంఏ అర్బన్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్
- పీజీ డిప్లొమా ఇన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్
- పీజీ డిప్లొమా ఇన్ రూరల్ లైవ్లీహుడ్ అండ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్
- పీజీ డిప్లొమా ఇన్ జనరల్ లీగల్ అవేర్‌నెస్
- పీజీ డిప్లొమా ఇన్ తెలంగాణ హిస్టరీ అండ్ కల్చర్
- పీజీ డిప్లొమా ఇన్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ (ప్రైమరీ అండ్ సెకండరీ స్కూల్ టీచర్స్, ఎర్లీ చైల్డ్‌హుడ్ అండ్ ఎడ్యుకేషన్)
- పీజీ డిప్లొమా ఇన్ ప్రీ ప్రైమరీ టీచర్ ఎడ్యుకేషన్
- పీజీ డిప్లొమా ఇన్ డిజిటల్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్
- పీజీ డిప్లొమా ఇన్ ఇ-గవర్నెన్స్
- యాంకరింగ్ డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ సర్టిఫికెట్ కోర్సు

అరేయ్ అన్నందుకు ప్రాణం పోయింది

- తక్కువ కులం వాడివంటూ దళిత యువకుడిపై దాడి
- మంచిర్యాల దవాఖానలో మృతి

సంపత్(ఫైల్)

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 30: బీసీ కులానికి చెందిన వారిని అరేయ్ అన్నందుకు ఓ దళిత యువకుడి ప్రాణం పోయింది. ఈ ఘటన మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని ఎర్రగుంటపల్లిలో శనివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 26న సాయంత్రం గ్రామానికి చెందిన దళిత యువకుడు ఆకుదారి సంపత్(25) కోడిగుడ్లు కొనేందుకు గ్రామంలోని ఓ కిరాణానికి వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన వీరబోయిన సతీశ్ యాదవ్, పంది మహేశ్, అలుగునూరి అరుణ్ అప్పటికే అక్కడ ఉన్నారు. అందులో సంపత్‌కు సతీశ్‌తో అంత కుముందే పరిచయం ఉంది. ఈ క్రమం లో అరేయ్ అని పిలవడంతో ఘర్షణ తలెత్తింది. ‘తక్కువ కులం వాడివి నన్ను అరేయ్ అంటవా’ అంటూ కోపోద్రిక్తులై సతీశ్‌తో పాటు మిగతా ఇద్దరు యువకులు సంపత్‌పై దాడి చేశారు. దీంతో సంపత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సంపత్‌ను చెన్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మంచిర్యాలకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సంపత్ శనివారం మృతి చెందాడు.

ఇగ్నోలో నాలుగేండ్ల డిగ్రీ

హైదరాబాద్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): వర్తమాన అవసరాలకు తగ్గట్టు విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా సంస్కరణల పథంలో అడుగులు వేస్తున్న ఇగ్నో వర్సిటీ కొత్తగా డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టింది. విదేశీ విద్యనభ్యసించడం, పరిశోధనలను ప్రోత్సహించడంలో భాగంగా ఈ ఏడాది తొలిసారిగా నాలుగేండ్ల డిగ్రీ కోర్సును అందుబాటులోకి తీసుకొచ్చింది. దూరవిద్యతోపాటు ఆన్‌లైన్‌లో పలు కోర్సులను ఆఫర్ చేస్తున్నది. 2024 జనవరి సెషన్ అడ్మిషన్ల నోటిఫికేషన్‌నూ విడుదల చేసింది. బీఏ, బీకాం, బీఎస్సీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్టు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రమేశ్, అసిస్టెంట్ డైరెక్టర్ బోళ్ల రాజు తెలిపారు. ఔత్సాహికులు జనవరి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రవేశ వివరాల కోసం www.ignou.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని, 9492451812ను సంప్రదించాలని సూచించారు.

కరెంట్ కట్.. రోగి మృతి?

మొదటిపేజీ తరువాయి...

శుక్రవారం తెల్లవారుజామున ఎంజీఎం అత్యవసర విభాగంలో చేరాడు. వైద్యసేవలు ప్రారంభించిన వైద్యులు ఆర్ఐసీయూ విభాగంలో చేర్చి వెంటిలేటర్ ఏర్పాటు చేశారు. చికిత్స కొనసాగుతున్న క్రమంలో శుక్రవారం రాత్రి ఎంజీఎంలో విద్యుత్తు అంతరాయం ఏర్పడి ఆర్ఐసీయూ విభాగానికి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో భిక్షపతికి అమర్చిన వెంటిలేటర్ పనిచేయకపోవడంతో శ్వాస సమస్య తీవ్రమై మృతిచెందినట్టు మృతుడి బంధువులు ఆరోపించారు. ఈ ఘటనపై ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ స్పందిస్తూ.. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్తు అంతరాయం ఏర్పడింది వాస్తమేనని, జనరేటర్ పనిచేస్తున్నప్పటికీ షార్ట్ సర్క్యూట్ కారణంగా సరఫరా జరగాల్సిన వైరింగ్ కాలిపోయిందని

బొజ్జ భిక్షపతి (ఫైల్)

తెలిపారు. కానీ.. బాధితుడు మృతి చెందిన సమయంలో వెంటిలేటర్ బ్యాటరీ బ్యాకప్‌తో కొనసాగుతూనే ఉన్నదని వివరించారు. బాధితుడి మృతికి విద్యుత్తు అంతరాయం కారణం కాదని, వ్యాధి తీవ్రతతో అంతర్గత రక్తస్రావం జరిగి.. రక్తపు వాంతులు ఎక్కువై మృతి చెందాడని స్పష్టం చేశారు. అర్ధరాత్రి సమయానికి విద్యుత్తు పునరుద్ధరణ జరిగినట్టు తెలిపారు. ఎంజీఎం అత్యవసర విభాగంతోపాటు పలు విభాగాల్లో ప్రస్తుత అవసరాలకు తగినట్టుగా విద్యుత్తు మరమ్మతులు చేపట్టనున్నట్టు వెల్లడించారు.

గురుకులాల్లో ప్రవేశానికి ఉమ్మడి పరీక్ష

- ఫిబ్రవరి 11న అన్ని జిల్లాల్లో ఎంట్రెన్స్ ఎగ్జామ్
- ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్నవారే అర్హులు
- ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం జనవరి 6 వరకు గడువు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్సీ, బీసీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం ఉమ్మడి నోటిఫికేషన్ జారీ అయింది. ఇంగ్లిష్ మీడియం విద్యాభ్యాసం అందుబాటులో ఉన్న ఈ గురుకులాల్లో ప్రవేశాల కోసం 2023-24 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న వారు అర్హులుగా నిర్ణయించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమయింది. దరఖాస్తులు చేసుకోడానికి జనవరి 6 వరకు గడువు విధించినట్టు జిల్లా గురుకులాల పరీక్ష కో-ఆర్డినేటర్ తెలిపారు. ప్రవేశ పరీక్ష వచ్చే ఫిబ్రవరి 11న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్నారు. అన్ని జిల్లాల్లోని నిర్ణీత పరీక్షా కేంద్రాల్లో కొనసాగే ఈ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫీజు రూ.100గా నిర్ణయించారు. పూర్తి వివరాల కోసం ఆయా గురుకుల విద్యాలయ సంస్థల అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని, లేదా 180042545678 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా తమను సంప్రదించాలని సూచించారు.

వాణిజ్య

ఆకట్టుకునే డిపాజిట్ స్కీంలను ప్రవేశపెట్టండి

పీఎస్‌బీ చీఫ్‌లతో నిర్మల

న్యూఢిల్లీ, డిసెంబర్ 30: ప్రభుత్వ రంగ బ్యాంకుల అధిపతులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బ్యాంకుల ఆర్థిక పరిస్థితి, పనితీరుపై ప్రధానంగా చర్చించిన వీరు.. సైబర్ సెక్యూరిటీపై ఆందోళన వ్యక్తంచేశారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు అధికమయ్యాయని, వీటిని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా వీరు చర్చించినట్లు బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి. అలాగే డిపాజిట్లను ఆకట్టుకోవడానికి ప్రత్యేక స్కీంలను ప్రవేశపెట్టాలని, తద్వారా భారీ స్థాయిలో నిధులను సమీకరించుకోవాలని బ్యాంక్‌ల అధిపతులకు మంత్రి సూచించారు. ఇదే సమయంలో మోసాలు, ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవలకాలంలో ఎస్బీఐతోపాటు బ్యాంక్ ఆఫ్ బరోడాలు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటును 125 బేసిస్ పాయింట్లు పెంచిన విషయం తెలిసిందే.

బంగారం.. జిగేల్

ఈ ఏడాది మెరిసిన పుత్తడి • 13 శాతం ఎగిసిన ధరలు • ఆల్‌టైమ్ హై రికార్డులు నమోదు • తులం రూ.64,460 వద్దకు

మదుపరుల ఇంట పసిడి కాంతులు విరజిమ్మాయి. బంగారంపై పెట్టుబడులు ఈ ఏడాది 13 శాతం రాబడు లను అందించాయి. ఎఫ్‌డీ, పీపీఎఫ్, ప్రభుత్వ చిన్న మొత్తాల పొదుపు పథకాల్ని మించి ఇన్వెస్టర్లకు పుత్తడి ప్రత్యామ్నాయంగా నిలిచింది.

హైదరాబాద్, డిసెంబర్ 30: బంగారంపై పెట్టుబడులు పెట్టిన మదుపరుల పంట పండింది. 2023లో పసిడి ధరలు ఏకంగా 13 శాతం ఎగిసాయి. సురక్షిత పెట్టుబడి సాధనలుగా పేరున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), ప్రభుత్వ భరోసాగల ఇతర చిన్న మొత్తాల పొదుపు పథకాలను మించి గోల్డ్ రిటర్న్స్ ఉండటం గమనార్హం. అమెరికా బ్యాంకింగ్ సంక్షోభం, అంతర్జాతీయంగా రాజకీయ, భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు, ఫెడ్ రిజర్వ్ ద్రవ్య విధానం నడుమ స్టాక్ మార్కెట్లు ఈ ఏడాది తీవ్ర ఒడిదుడుకులకు లోనైన విషయం తెలిసిందే. దీంతో మదుపరులు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లించారు. ఈ పరిణామాలే మార్కెట్‌లో పసిడి రాబడులను మరింత పెంచాయి.

ఆల్‌టైమ్ హైకి..

ఈ ఏడాది తులం మేలిమి (24 క్యారెట్) బంగారం ముునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ హై రికార్డు స్థాయిని తాకుతూ రూ.64,460 పలికింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ వంటి ప్రధాన సూచీలు పంచిన ప్రతిఫలాలు సైతం దాదాపుగా వెలవెలబోయే పరిస్థితే నెలకొన్నది. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ నవంబర్, డిసెంబర్ నెలల్లోనే పరుగులు పెట్టాయి. వచ్చే ఏడాది వడ్డీ రేట్ల కోతలపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఇస్తున్న సంకేతాలే ఇందుకు కారణం. అందువల్లే ఈక్విటీ ఇన్వెస్టర్లకు ఈసారి చెప్పుకోదగ్గ లాభాలు వచ్చిపడ్డాయి. లేకపోతే టాప్ ప్లేస్ రిటర్న్స్ జాబితాలో బంగారంపై పెట్టుబడులే నని మెజారిటీ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అటు గ్లోబల్ మార్కెట్‌లోనూ ఔన్సు పుత్తడి విలువ ఏకంగా 2,148 డాలర్లకు చేరడం విశేషం. మరోవైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ ఏడాది 800 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొన్నట్టు గణాంకాలు చెప్తున్నాయి. ఇది కూడా గోల్డ్ మార్కెట్‌కు కలిసొచ్చింది. ఇక ఈ ఏడాది అక్షయ తృతీయ, ధనత్రయోదశి ఇతరత్రా పండుగల్లో బంగారం అమ్మకాలు సైతం ఆశాజనకంగా సాగాయి.

తులం రూ.67 వేలకు..

2024లో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేటు ఏకంగా రూ.67,000ను తాకవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది దూకుడు.. వచ్చే ఏడాది కూడా కొనసాగగలదన్న అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో పర్సనల్ ఫైనాన్స్ ఎక్స్‌పర్ట్స్ సైతం మదుపరులు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారానికి 10-15 శాతం పెట్టుబడుల్ని కేటాయించుకోవచ్చని సలహా ఇస్తున్నారు. ఇదే సమయంలో వచ్చే ఏడాది గోల్డ్ లోన్స్‌కు కూడా విపరీతమైన డిమాండ్ ఉండవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే మరికొందరైతే తులం రూ.72,000లకు వెళ్లవచ్చని అంచనా వేస్తుండటం గమనార్హం.

ఆభరణాల ఎగుమతులు డౌన్

నవంబర్ నెలలో 4 శాతం క్షీణత

ముంబై, డిసెంబర్ 30: ఆభరణాల ఎగుమతులు తగ్గుముఖం పట్టాయి. నవంబర్ నెలలో రూ.19,018.18 కోట్ల విలువైన జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ ఎగుమతి అయ్యాయని జీజేఈపీసీ వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో ఎగుమతి అయిన రూ.19,917 కోట్ల కంటే ఇది 4.52 శాతం తక్కువని జెమ్ అండ్ జ్యూవెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(జీజేఈపీసీ) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. సరఫరా వ్యవస్థలో అవాంతరాలు ఎదురవడం వల్లనే ఎగుమతులు తగ్గాయని పేర్కొంది. డైమండ్ల దిగుమతులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చితితో ఆభరణాలకు డిమాండ్ పడిపోయిందని జీజేఈపీసీ చైర్మన్ విపుల్ షా తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఆభరణాల ఎగుమతులు పుంజుకునే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.

- గత నెలలో కట్, పాలిష్ డైమండ్ల ఎగుమతులు ఏడాది ప్రాతిపదికన 9.65 శాతం తగ్గి రూ.9,217.88 కోట్లకు పరిమితమయ్యాయి. ఏడాది క్రితం ఇది రూ.10,202.54 కోట్లుగా ఉన్నది.
- పసిడి ఆభరణాల ఎగుమతులు 9.2 శాతం పెరిగి రూ.6,724.95 కోట్లకు చేరాయి. 2022 నవంబర్ నెలలో రూ.6,158 కోట్లు లేదా 753.5 మిలియన్ డాలర్లుగా ఉన్నది.

hi NANNA
4వ వారం
దేశి
70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 6.15PM
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.00,7.45PM
ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 1.10PM
పెంట్రల్ - పంజాగుట్ట 1.20,7.25PM
ఇన్‌ఆర్బిమాల్ - మాదాపూర్ 4.35,7.50PM
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 12.20,7.55,11.00
గలేరియా -పంజాగుట్ట 1.50,7.50PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.20,10.45PM
పివిఆర్ - మూసారంబాగ్ 1.40,7.15PM
ప్రెస్టిజ్ ఫ్లైమ్ - గచ్చిబౌలి 1.50PM
ఐకాన్ - హైటెక్ సిటీ 4.15,10.40PM
ATRIUM - గచ్చిబౌలి 12.30,10.30PM
ఎస్2 సినిమాస్ - మల్లాపూర్ 3.55PM
మంజీర మాల్ - కూకట్‌పల్లి 9.10,4.20PM
CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.10PM
డి.యస్.ఎల్ - ఉప్పల్ 1.00,3.30PM
మంత్రామాల్ - అత్తాపూర్ 12.50PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.30,10.40PM
జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి 1.10,7.35,10.40PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 1.25,10.30PM
పద్మవైష్ణవి - కాచిగూడ 1.00,7.25,10.40PM
అశోక - వై.జంక్షన్ 1.15,10.40PM
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
టివోలి - సికింద్రాబాద్ 1.20,8.00
మిరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 3.25PM
మిరజ్ ఎ/సి - ఐడిపిఎల్ 3.25PM
మిరజ్ ఎ/సి - చందానగర్ 7.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20PM
ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్ 4.45PM
ఎఎంఆర్ -మౌలాలి 1.00,8.00PM
రాధిక ఎ/సి - కాప్రా 7.40PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,9.30
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 4.25PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 1.45,7.35PM
పివిఆర్ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.20,10.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.30,7.25PM
ఐపిఆర్ -కూకట్‌పల్లి 4.20PM
పివిఆర్ స్టూడియో - కొంపల్లి 7.40PM
ఎఎంబి - గచ్చిబౌలి 1.00,10.15PM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.15,7.45PM
ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 7.50
జెపి ఎ/సి - చందానగర్ 1.20,10.35PM
పివిఆర్ యస్2 - వరంగల్
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
మినోద 70 ఎ/సి - ఖమ్మం
పివిఆర్ జెపి ఎ/సి - ఆర్మూర్
విట్రోస్ కాంప్లెక్స్- మిర్యాలగూడ
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్
ఎడివి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
ప్రతిమ - కరీంనగర్
మల్టిప్లెక్స్ - గద్వాల్
వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ
ముక్త శ్రీనివాస - కరీంనగర్
జెమిని - మంచిర్యాల
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్